సాక్షి
పశ్చిమగోదావరి


సోమవారం, 1, ఏప్రిల్, 2024



చవులూరిస్తున్న హలీరా
రంజాన్ ఉపవాస దీక్ష విరమణలో ముస్లింలు వినియోగించే హలీరా (గంజ)కి ఎంతో విశిష్టత ఉంది. 66 ఏళ్లుగా చింతలపూడి హలీరాకు ప్రత్యేక స్థానం ఉంది. 8లో



నగదు స్వాధీనం
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా రూ.2.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. 8లో



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ సోమవారం (సాయంత్రం)	సహరి మంగళవారం (ఉదయం)
భీమవరం	6.23	4.39
ఏలూరు	6.26	4.37

న్యూస్‌రీల్

అవ్వాతాతలకు టీడీపీ ద్రోహం
మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుగొండ : వలంటీర్లపై పగబట్టిన చంద్రబాబు తన జేబు సంస్థ ద్వారా ఫిర్యాదు చేయించి అవ్వాతాతలకు తీరని ద్రోహం చేశారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. ఆదివారం పెనుగొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు, కూటమి నాయకులు నిత్యం దుష్ప్రచారం, విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఓ రోజు టెర్రరిస్ట్ అంటూ.. మరోరోజు ఉన్మాది అంటూ వలంటీర్లను దుయ్యబడుతున్నారన్నారు. ఒక్కోసారి సన్నాయి నొక్కులు నొక్కుతూ వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తానంటూనే.. వారిపై ఫిర్యాదు చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వలంటీర్లలో 70 శాతానికి పైగా మహిళలే ఉన్నారని, వారినీ కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వలంటీర్లు పారదర్శకంగా సేవలందిస్తున్నారని, దీంతో ఓర్వలేక చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించారని ఆరోపించారు. ఈసీ నిర్ణయంతో అవ్వాతాతలు మరోసారి మండుటెండలో పింఛన్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలు చంద్రబాబును తరిమి కొట్టడం ఖాయమన్నారు.

వలంటీర్లపై కుట్రలు
వైఎస్సార్‌సీపీ ఉండి అభ్యర్థి పీవీఎల్



కాళ్ల : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వలంటీర్లపై చంద్రబాబు కుట్రలు మరోసారి బయటపడ్డాయని వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదఅమిరం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో కీలక పాత్ర పోషించే వలంటీర్లపై తొలి నుంచి టీడీపీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. వలంటీర్ల ద్వారా పింఛన్‌లు ఇవ్వకుండా చేసిన చంద్రబాబు కుయుక్తులను ప్రజలు, లబ్ధిదారులు ఎండగట్టాలన్నారు. చంద్రబాబు అండ్ కో వలంటీర్ల వ్యవస్థపై విషం చిమ్ముతూనే ఉందని గుర్తు చేశారు. గతంలో ఏనాడూ చంద్రబాబు సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతినెలా ఒకటో తారీఖున వలంటీర్లు ఇంటి తలుపు తట్టి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరలకు పింఛన్లు అందిస్తున్నారన్నారు. వలంటీర్ల వ్యవస్థపై దుర్మార్గపు ఆలోచన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా సీఎం జగన్ వెంటనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

వలంటీర్లపై కక్షతోనే..
గుడాల గోపి, వైఎస్సార్ సీపీ పాలకొల్లు అభ్యర్థి



పాలకొల్లు అర్బన్ : అవ్వాతాతలకు ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్ అందిస్తున్న వలంటీర్లను విధుల నుంచి ఎన్నికల కమిషన్ తప్పించడం చంద్రబాబు కుట్రేనని వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు జేబు సంస్థకు చెందిన నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఈసీకి ఫిర్యాదు చేయించి రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అవ్వాతాతల ఉసురు చంద్రబాబుకి తగులుతుందన్నారు. ప్రతి నెలా 1వ తేదీన వేకువజామునే వలంటీర్లు అవ్వాతాతలు, దివ్యాంగులకు, వితంతువులకు పింఛన్లు అందించేవారన్నారు. వలంటీర్లపై చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, చంద్రబాబు అధికారంలోకి వస్తే వలంటీర్లను తొలగిస్తారని అర్థమయ్యిందన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరుగుతున్న మంచిని చంద్రబాబు అడ్డుకోవడం తగదన్నారు.

ప్రత్యామ్నాయ కార్డులు ఇవే
భీమవరం (ప్రకాశంచౌక్) : సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు గుర్తింపు కార్డు చూపించి ఓటు వినియోగించుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఓటరు ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫొటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఆధార్ కార్డ్, ఎన్‌ఆర్‌జీఎస్ జాబ్ కార్డ్, బ్యాంక్/ పోస్టాఫీసు పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ స్మార్ట్‌కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ఉద్యోగుల సేవా గుర్తింపు కార్డులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డ్ వంటి 12 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు.



తణుకు టౌన్: వేల్పూరులో సమాధుల వద్ద నివాళులర్పిస్తున్న విశ్వాసులు



ఉండి : యండగండిలో సమాధులను అలంకరిస్తున్న క్రైస్తవులు



పెనుగొండ : పెనుగొండలో ఈస్టర్ ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

లోకానికి మహోదయం.. ఏసు పునరుత్థానం

సత్యం, శాంతి వర్థిల్లిన రోజుగా ఈస్టర్ వేడుకలు జిల్లావ్యాప్తంగా వైభవంగా జరిగాయి. క్రైస్తవ విశ్వాసులు విద్యుత్ దీపాలు, పూలతో సమాధులను సుందరంగా అలంకరించి అర్ధరాత్రి నుంచి ఆదివారం వేకువజాము వరకూ తమ బంధువులను స్మరించుకున్నారు. ఉదయం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

పండుటాకులపై బాబు పగ

ప్రతినెలా ఒకటో తారీఖున తెలతెలవారక ముందే తలుపు తట్టి పింఛన్లు అందిస్తూ వృద్ధుల మోముల్లో చిరునవ్వులు చిందిస్తోంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. వలంటీర్ల ద్వారా ఇంటికే పింఛన్లు పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తోంది.. ఇది చూసి ఓర్వలేని తెలుగుదేశం పార్టీ ఎన్నికల కోడ్‌ను అడ్డుపెట్టుకుని అక్కసును వెళ్లగక్కింది. ఏప్రిల్ 1 రానుండటంతో గంపెడాశలతో పింఛన్ సొమ్ముల కోసం వేచి చూస్తున్న పండుటాకులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. టీడీపీ కూటమి కుటిల రాజకీయాలతో వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా కోర్టులకు వెళ్లి మరీ పింఛన్ల పంపిణీని అడ్డుకునే ప్రయత్నంపై సామాజిక పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధులపై కాఠిన్యమేల..
- పెన్షన్లపై టీడీపీ నీచ రాజకీయాలు
- వలంటీర్లతో పంపిణీని అడ్డుకున్న వైనం
- వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల ఆవేదన
- టీడీపీ కూటమిపై పెరుగుతున్న అసంతృప్తి

ఏలూరు టౌన్/సాక్షి, భీమవరం: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర సామాజిక పింఛన్ లబ్ధిదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. ఎన్నికల హామీలో భాగంగా పింఛన్‌ను దశల వారీగా రూ.3 వేలకు పెంచారు. అలాగే సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రతినెలా ఒకటో తారీఖున గడప చెంతకే పింఛన్ సొమ్ములు అందించారు. గతంలో రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడి పెన్షన్ తెచ్చుకునే పరిస్థితికి స్వస్తి చెప్పటం, ఇంటి తలుపు తట్టి మరీ పింఛన్ డబ్బులు ఇవ్వటంతో లబ్ధిదారులు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పింఛన్ లబ్ధిదారులంతా సీఎం జగన్‌కు అండగా ఉంటారనే అక్కసుతో చంద్రబాబు కుట్రలకు పదునుపెట్టారు. సిటిజన్ ఫోరమ్ ఫర్ డెమొక్రసీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయించి మరీ పెన్షన్ పంపిణీపై కుట్రలు చేశారు. దీనిపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.



వైఎస్సార్ సామాజిక పింఛన్లు (ప్రతినెలా)

ఏలూరు జిల్లా	పశ్చిమగోదావరి జిల్లా
2,71,676 మంది..	2,36,722 మంది..
రూ.81.17 కోట్ల అందజేత	రూ. 69.74 కోట్ల అందజేత

రాజకీయాలు సరికాదు



పెన్షన్ డబ్బులతో ఇంటి అద్దె చెల్లిస్తున్నా. 1వ తేదీనే పెన్షన్ డబ్బులు వలంటీర్ ఇంటికే తీసుకువచ్చి ఇస్తున్నారు. మాకు పెన్షన్ రాకుండా అడ్డుకునే వారికి మానవత్వం లేదు. పేదలకు మంచి చేస్తే రాజకీయాలు చేయటం సరికాదు. చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారు.

– తుమ్మూరి సత్యనారాయణ, దివ్యాంగుడు, ఏలూరు

ఆ తిప్పలు మాకొద్దు



గతంలో పింఛన్ల కోసం పడిన తిప్పలు మాకొద్దు. నడవలేని స్థితిలో, వృద్ధాప్య భారంతో ఇబ్బంది పడుతుంటే పింఛన్‌ను వలంటీర్ల ద్వారా ఇంటికే పంపిస్తున్న సీఎం జగన్ చేసిన మంచి పనిని కొనసాగించాలి. సచివాలయం వద్ద క్యూలైన్లలో నిలబడే ఓపిక, సహనం మాకు లేదు.

– షేక్ ఫాతిమా, ఆకివీడు

అన్యాయం చేసినట్లే..



వలంటీర్ల వ్యవహారంలో ఎన్నికల సంఘం నిర్ణయం సరైంది కాదు. ఇది అవ్వాతాతలకు అన్యాయం చేసినట్లే. వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తారీఖున పింఛన్లు ఇంటికే అందిస్తున్నారు. వాళ్లను విధుల నుంచి తప్పించడం వల్ల ప్రభుత్వ అధికారులు పెన్షన్ ఎలా అందిస్తారనే ఆందోళన అందరిలో ఉంది.

– సంధి పెద్దిరాజు, యాళ్లవానిగరువు

సమంజసం కాదు



సీఎం జగన్ పెన్షన్ల నుంచి పథకాల వరకూ మాకు శ్రమ లేకుండా వలంటీర్లు ద్వారా అందిస్తున్నారు. పింఛన్ మొత్తాన్ని పెంచుతూ అండగా నిలిచారు. అటువంటి వలంటీర్ వ్యవస్థపై బురదచల్లడం సమంజసం కాదు. మాకు సేవలు అందడం చంద్రబాబు, ఆయన కూటమికి ఇష్టం లేనట్లు ఉంది.

–చిలకపాటి సుశీల, రాయకుదురు

పెన్షన్‌తోనే జీవనం



ఏలూరు కత్తేపువీధిలో గుడిలో భగవంతుడికి సేవలు చేస్తూ ప్రతినెలా వచ్చే రూ.3 వేల పింఛన్ సొమ్ములతో జీవనం సాగిస్తున్నాను. యథావిధిగా ఈ నెలా పింఛన్ వస్తుందని గంపెడాశలతో ఎదురుచూస్తుండగా ఈ వార్త తెలిసింది. ఎప్పుడు వస్తుందో అర్థం కావడం లేదు.

– అప్పల నర్సమ్మ, ఏలూరు

జగన్‌తోనే మేలు



గతంలో రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, వచ్చిన కొద్దిపాటి సొమ్ములోనే అక్కడి వారికి వాటా ఇస్తేగానీ చేతిలో పెట్టేవారు కాదు. కానీ సీఎం జగన్ వచ్చాక మా పరిస్థితి మారింది. ఇంటికే వచ్చి వలంటీర్ పెన్షన్ ఇస్తున్నారు. జగన్‌బాబు ఉంటేనే మాకు మేలు.

– గోలపాద సారమ్మ, ఏలూరు

పంపిణీని అడ్డుకోవడం తగదు



ప్రతినెలా ఇంటికే పెన్షన్ సొమ్ము ఇస్తూ సీఎం జగన్‌బాబు ఆదుకుంటున్నారు. ఈ డబ్బులు మందులకు, తినటానికి ఉపయోగపడుతున్నాయి. చంద్రబాబుకు చెందిన వారు కోర్టుకు వెళ్లి మాకు డబ్బులు ఇవ్వకుండా అడ్డుకోవటం సరికాదు. పేదల జీవితాలతో ఆడుకోవటం చంద్రబాబుకు అలవాటే.

– బెజవాడ సీతారత్నం, ఏలూరు టూటౌన్

చంద్రబాబును నమ్మం



పేదలకు న్యాయం చేయటం చంద్రబాబుకు ఎప్పుడూ రాదు. పెన్షన్లను ఇంటికి వచ్చి పంపిణీ చేస్తుంటే ఎన్నికల పేరుతో అడ్డుకోవటం దారుణం. చంద్రాబు పేదలకు ఏమీ చేయకపోగా, ఇప్పుడు పింఛన్ పంపిణీపై కేసులు వేయటం నీచం. ఆయనకు తగిన బుద్ధి చెబుతాం.

– కొత్తపల్లి రాణి, ఏలూరు 44వ డివిజన్

చాలా దారుణం



వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని నిలిపివేయడం చాలా దారుణం. ఈనెల పింఛన్ ఎలా ఇస్తారో అర్థం కావడం లేదు. 80 ఏళ్ల వయసులో అనారోగ్య పరిస్థితుల్లో మంచానికే పరిమితమైన నేను పింఛన్ కోసం ఎక్కడికి వెళ్లగలను. నాలాంటి వాళ్లను ఇబ్బంది పెట్టడానికే ఇలాంటి నిబంధనలు పెడుతున్నారా.

– షేక్ సైదాబీ, తణుకు

చంద్రబాబువి నీచ రాజకీయాలు



చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు పెట్టింది పేరు. ఆయన పేదలకు ఒక్క మంచి పనీ చేయకపోగా, సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమాన్ని అడ్డుకోవాలని చూడటం సిగ్గుచేటు. వలంటీర్లు, పెన్షన్‌దారులను చూస్తే చంద్రబాబు కూటమికి భయం, వణుకు పుడుతుంది. వారికి ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.

– వైఎస్‌వీ శివరావు, జేసీఎస్ జిల్లా కన్వీనర్, ఏలూరు

ప్రజలంతా వలంటీర్లకు అండగా నిలవాలి

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్ ఎందుకంత కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రశ్నించారు. భీమవరం 39వ వార్డుకు చెందిన 22 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి మాట్లాడుతూ చంద్రబాబుకు చెందిన నిమ్మగడ్డ రమేష్, వర్ల రామయ్య వలంటీర్ల వ్యవస్థను రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టుకు కూడా వెళ్లారని చెప్పారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు వలంటీర్లు అందించిన సేవలను ఎవరూ మర్చిపోలేదని, ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు వస్తున్న చంద్రబాబు కూటమి అభ్యర్థులకు ప్రజలు చెప్పుతో సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి 50 కుటుంబాలకూ ఒక వలంటీర్‌ని నియమించి తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించేలా పాలన సాగిస్తున్నారని తెలిపారు. వలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవల కారణంగా తమకు రాజకీయంగా పుట్టగతులుండవని భావించిన చంద్రబాబు, పవన్.. వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని కుట్ర చేశారన్నారు. కరోనా సమయంలో కూడా వలంటీర్లు అందించిన సేవలు అద్వితీయమని అన్నారు. చంద్రబాబు, పవన్ కుట్రలతో వలంటీర్ల వ్యవస్థకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలంతా వలంటీర్లకు అండగా ఉండాలని ఆయన కోరారు.



రాజీనామా చేసిన వలంటీర్లతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

కైకలూరు జనసేన సీటు నాదే..

- పవన్ కల్యాణ్ నాకు సీటు లేదని చెప్పలేదు
- ఏప్రిల్ 19న నామినేషన్ వేస్తాను
- జనసేన నేత బీవీ రావు

కైకలూరు: పొత్తుల కుంపటి ఏలూరు జిల్లా కైకలూరులోనూ రాజుకుంది. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుల్లో భాగంగా కైకలూరు సీటును బీజేపీ నుంచి కామినేని శ్రీనివాస్‌కు కేటాయించారు. ఇప్పటికే ఆయన గ్రామాల పర్యటనలు సైతం చేస్తున్నారు. అయితే జనసేన సీటును బీవీ రావు ఆశిస్తున్నారు. 2019లో జనసేన తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. అప్పటి నుంచి జనసేన ఇన్‌చార్జిగా జెండాను మోస్తూ గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేశారు. పొత్తుల్లో భాగంగా కామినేనికి సీటు కేటాయించడంపై భైరవపట్నం శుభం ఫంక్షన్ హాలులో ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి జనసేన నాయకులు, అభిమానులు, బీవీ రావు సామాజికవర్గమైన యాదవ సామాజిక వర్గం వారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండాలు మోసి, పార్టీ కోసం కష్టపడితే పవన్ కల్యాణ్ సీటును త్యాగం చేయడం ఏమిటని నాయకులు ప్రశ్నించారు. కైకలూరు సీటు విషయంలో పునరాలోచన చేయాలని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న జనసేన ఇన్‌చార్జి బీవీ రావు

పొత్తు ధర్మం పాటించాలి

టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి, కొరుకొల్లు సర్పంచ్ బి.లీలా కనకదుర్గ, బీజేపీ నేత కీర్తి వెంకట రామప్రసాద్ మరికొందరు మాట్లాడుతూ.. పొత్తు ధర్మం పాటించాలని, పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా ప్రసంగించారు. కైకలూరు సీటు బీవీ రావుకే కేటాయించాలని బీజేపీ అభ్యర్థి కామినేనికి సహకరించబోమని ఓ వ్యక్తి బహిరంగంగా గొడవకు దిగాడు. ఏలూరు జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ యాదవ సామాజిక వర్గానికి సీటు ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. కొల్లేరు అభివృద్ధి సంఘ అధ్యక్షుడు మోరు విజయరామరాజు మాట్లాడుతూ జనసేన కోసం కష్టపడితే చివరకు సీటు ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ జనసేన మీడియా ఇన్‌చార్జి నాగనబోయిన విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లావేటి వీరశివాజీ, కోట విప్లవ వరప్రసాద్, దేవేంద్రగుప్తా, వెంకన్నబాబు, గణేష్, వీరాంజనేయులు, ప్రభు ఏసు, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

19న నామినేషన్

కైకలూరు సీటు పొత్తుల్లో భాగంగా బీజేపీకి గాని, కామినేని శ్రీనివాస్‌కు గాని ఇస్తున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనతో చెప్పలేదని బీవీ రావు ఈ సందర్భంగా తెలిపారు. కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని చెప్పారు. కాబట్టి కైకలూరు జనసేన సీటు తనదేనని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 19న జనసేన పార్టీ తరఫున నామినేషన్ వేస్తున్నానని బీవీ రావు ప్రకటించారు. ఆయన్ని బుజ్జగించడానికి వచ్చిన టీడీపీ, బీజేపీ నేతలు బీవీ రావు ప్రకటనతో కంగుతిన్నారు. రానున్న రోజుల్లో జనసేన నుంచి బీజేపీకి మరింత వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఈ సమావేశంతో తేటతెల్లమయ్యాయి.

క్లుప్తంగా

బీచ్‌లో పర్యాటకుల సందడి



పేరుపాలెం బీచ్‌లో సేదదీరుతున్న పర్యాటకులు

మొగల్తూరు: కేపీ పాలెం, పేరుపాలెం బీచ్‌లు ఆదివారం సందర్శకులతో కళకళలాడాయి. బీచ్‌కు వచ్చిన పర్యాటకులు సముద్ర స్నానం చేస్తూ సేదతీరారు. అనంతరం తీరంలోని ఆలయాలను దర్శించుకున్నారు. మరో వైపు ఈస్టర్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తీరంలోని వేలాంకణీ మాత దర్శనానికి వచ్చిన క్రైస్తవులు కూడా సముద్ర స్నానమాచరించారు.

తనిఖీల్లో 2.2 లక్షల నగదు స్వాధీనం



నగదును స్వాధీనం చేసుకుంటున్న దృశ్యం

కామవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో ముగ్గురి నుంచి రూ. 2.2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మండల ఎన్నికల అధికారి మహమ్మద్ మొహిద్దీన్ తెలిపారు. ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏలూరుకు చెందిన వ్యక్తి నుంచి రూ.52,900, కామవరపుకోటకు చెందిన వ్యక్తి నుంచి రూ.86,400, పెద్ద తాడేపల్లికి చెందిన వ్యక్తి నుంచి రూ.62,700 స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిని సత్యవేణికి అందజేశారన్నారు. ఈ నగదుకు ఏలూరు ట్రెజరీ ఎన్నికల అధికారికి తగిన ఆధారాలు చూపిస్తే వారికి ఇస్తారని ఎన్నికల చెక్‌పోస్ట్ అధికారి తెలిపారు.

విద్యుత్ ప్రమాదంపై కేసు నమోదు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక సత్రంపాడులో జరిగిన విద్యుత్ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు. మార్చి 12న స్థానిక సాత్రంపాడు పరిధిలో ఒక ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫిర్యాదుపై విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్ళారు. స్థానిక లైన్‌మెన్ విద్యుత్ స్తంభం ఎక్కి సమస్య పరిష్కరించాల్సి ఉండగా ఆ పరిధిలో పనిచేసే ఎనర్జీ అసిస్టెంట్ అర్జా వినోద్ బాబును స్తంభం ఎక్కించి పనులు చేయించారు. సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా విద్యుత్ సరఫరా చేశారు. దీంతో స్తంభంపై పని చేస్తున్న వినోద్‌బాబు విద్యుత్ షాక్‌కు గురై గాయపడ్డాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సంస్థ ఖర్చులతో వైద్యం చేయించాల్సి ఉండగా ఆ పని చేయలేదు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే విధుల నుంచి సస్పెండ్ చేయవచ్చనే భయంతో ఉదాసీనంగా వ్యవహరించారు. దీనిపై బాధితుడి సంబంధీకులు ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఐపీసీ సెక్షన్ 337 ప్రకారం కేసు నమోదు చేశారు.

చవులూరిస్తున్న హరీరా

- చింతలపూడిలో 60 ఏళ్లుగా అందుబాటులో విశిష్ట వంటకం
- రంజాన్ మాసంలో ఇఫ్తార్ వేళ స్వీకరిస్తున్న దీక్షాపరులు
- 20 రకాల దినుసులతో హలీమ్‌కు దీటుగా ప్రత్యేకంగా తయారీ
- ముస్లింలతో పాటు హిందువుల్లోనూ ఆహార పానీయంపై ఆసక్తి



ఇఫ్తార్ ఉపవాస విరమణ సమయంలో హరీరాను సేవిస్తున్న దీక్షాపరులు

చింతలపూడి: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఆచరించే ఇస్లాం మార్గదర్శకాల్లో రంజాన్ ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రంజాన్ నెలలో 30 రోజుల పాటు కఠోర ఉపవాసాలు ఆచరించడంతో పాటు ఐదు పూటలా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ప్రారంభమయ్యే రోజా (ఉపవాసాలు) షవ్వాల్ నెలవంక దర్శనంతో ముగుస్తాయి. ప్రతి ముస్లిం నమాజుతో పాటు తప్పనిసరిగా ఉపవాసాలు పాటించాలని ఇస్లాం సూచిస్తోంది. తెల్లవారుజామునకు ముందునుండే ఉపవాస దీక్ష (సహర్) ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు పాటిస్తారు. పగటి సమయమంతా అన్నపానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోరు. సాయంత్రం ఇఫ్తార్‌తో దీక్ష విరమిస్తారు. పగలంతా ఉపవాసం పాటించిన దీక్షాపరులు సాయంత్రం నిర్దిష్ట వేళలో పండ్లు, ఫలహారాలతో దీక్ష విరమిస్తారు. ఈ సందర్భంగా ఇఫ్తార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఉమ్మడిగా కూర్చుని ఉపవాసాన్ని విరమిస్తారు. ఖర్జూరపు పండ్లు, హలీం, హరీరా వంటి ప్రత్యేక పదార్థాలతో ఉపవాస దీక్ష విరమణ చేస్తారు.

హరీరాకు ప్రత్యేక స్థానం

ఉపవాస దీక్ష విరమణలో వినియోగించే హరీరా (గంజి)కి ఈ ప్రాంతంలో ఎంతో విశిష్టత ఉంది. గత 66 ఏళ్లుగా చింతలపూడి హరీరాకు ప్రత్యేకత స్థానం ఉంది. రోజంతా ఉపవాసం ఉన్న వారు ఈ హరీరా తాగితే తిరిగి శక్తిని పొందుతారు. దీనిలో ఉపయోగించే పదార్థాలన్నిటిలోను పోషకాలు ఎక్కువగా ఉండటం విశేషం. ముఖ్యంగా కేలరీలు ఎక్కువగా ఉండే ఈ హరీరా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే పీచు పదార్థం కారణంగా పొట్ట నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఇందులో ఉపయోగించే మసాలా దినుసులు, డ్రై ఫ్రూట్స్ అధిక రక్తపోటు, మధుమేహంతో బాధపడే వారికి ఉపశమనం కలిగిస్తాయి. హరీరా తయారు చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. కట్టెల పొయ్యిపై తయారు చేయడంతో దీని రుచి అద్భుతంగా ఉంటుంది.

తయారీ ఇలా

హరీరా తయారీలో బియ్యం రవ్వ, మటన్‌ఖైమా, వేరుశనగ నూనె, డాల్డా, అల్లం, వెల్లుల్లి, కొబ్బరి, పొదీన, కొత్తిమీర, కరివేపాకు, ఉల్లిపాయలు, టమాటా, లవంగాలు, దాల్చిన చెక్క, పెసర పప్పు, కారం, పసుపు, జీలకర్ర, ఇలాచి, డ్రై ఫ్రూట్స్ ఇలా 20 రకాల దినుసులను వినియోగిస్తారు. అనేక రకాల సుగంధ ద్రవ్యాలను వేసి తయారు చేయడం వల్ల ఇది హైదరాబాద్ హలీంకు ఏమాత్రం తీసిపోకుండా రుచికరంగా ఉంటుంది. దీంతో ముస్లింలే కాకుండా హిందువులు కూడా ఈ ఆహార పానీయాన్ని సేవించేందుకు ఆసక్తి చూపుతుంటారు.

ఐదు దశాబ్దాలుగా..



చింతలపూడిలో హరీరా ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాంత ముస్లింలను అలరిస్తోంది. రంజాన్ నెల వచ్చిందంటే నెలరోజుల పాటు హరీరాకు ప్రత్యేక స్థానం ఉంటుంది.

– సయ్యద్ రహీం (బాబు), జామియ మస్జిద్ కమిటీ అధ్యక్షులు

ఔషధంగా పనిచేస్తుంది



ఉపవాస దీక్షలో తప్పనిసరిగా ముస్లింలు హరీరా సేవించి దీక్షను విరమిస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాక పగలంతా ఉపవాసాలు ఉన్న వారికి శక్తిని ఇచ్చే ఔషధంగా పనిచేస్తుంది.

– ఎండీ జిలానీ, జామియ మస్జిద్ కమిటీ కార్యదర్శి

రోజుకు రూ.5 వేల ఖర్చు



అరవై ఏళ్ల క్రితం రోజుకు 3 రూపాయల వ్యయంతో అప్పటి జమాతె ఇస్లామి హింద్ నాయకులు బషార్‌తుల్లా హరీరా తయారు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం రోజుకు రూ.5వేలు ఖర్చు అవుతోంది.

– ఎండీ ఇస్మాయిల్, అంజుమన్ మహాఫిజుల్ ఇస్లాం కమిటీ

రంజాన్ నెలలో స్పెషల్



ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో 30 రోజుల ఉపవాసం ఉండి హరీరా సేవించడం ఆరోగ్యానికి మంచిది. భగవంతుని కృప కోసం ఇఫ్తార్ సమయంలో హరీరా సేవిస్తారు.

– షేక్ హుస్సేన్, జమాతె ఇస్లామి హింద్ అధ్యక్షుడు

వలంటీర్లపై చంద్రబాబు దుష్ప్రచారం



చీకటిమిల్లి మంగరాజు

భీమవరం: ఎన్నో సేవలు అందించిన వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు అన్నారు. భీమవరంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇంటికి వెళ్ళి పింఛన్ల పంపిణీ నుంచి, కరోనా కాలంలో వలంటీర్లు ఎన్నో ఉన్నతమైన సేవలు అందించారన్నారు. గతంలో కూడా పవన్ కల్యాణ్ వలంటీర్లపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వీరాంజనేయులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తే టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చాడంటూ హేళనగా, చులకనగా చంద్రబాబు మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీలంతా జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారన్నారు.

368 అభ్యర్థనలకు అనుమతులు

ఏలూరు (మెట్రో): జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ, ఎన్‌కోర్ ద్వారా అందిన అభ్యర్థనల్లో ఇంతవరకూ 368 అనుమతులు ఇచ్చామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మరో 30 పరిశీలనలో ఉన్నాయన్నారు. సరైన రీతిలో దరఖాస్తు చేయని 203 తిరస్కరించామన్నారు. సీ విజిల్ ద్వారా 181 ఫిర్యాదులు అందగా వాటిలో 95 పరిష్కరించామన్నారు. ఎన్నికలకు సంబంధం లేని 86 ఫిర్యాదులు తిరస్కరించామన్నారు. మీడియాలో ఎన్నికల ఉల్లంఘనలపై వచ్చిన 68 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. ఇంతవరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ.81.76 లక్షల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు.

80 శాతం మహిళలు వైఎస్సార్‌సీపీ వెంటే..



పీవీఎల్ నర్సింహరాజు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

ఆకివీడు: ఉండి నియోజకవర్గం త్వరలోనే వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా మారుతుందని పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల్ని ప్రతి ఇంటికి చేరేలా కృషి చేశానని చెప్పారు. సంక్షేమ పథకాలతో పేద ప్రజలు, రైతులు, మహిళలు ఆర్థికంగా నిలబడ్డారన్నారు. మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట అమలుజేశారన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్ము మహిళల ఖాతాల్లోనే జమ చేస్తున్నారని చెప్పారు. ఆసరా, చేయూత, కాపు నేస్తం, తోడు, అమ్మఒడి, ఫీజురీయింబర్స్‌మెంట్ తదితర పథకాల సొమ్ము సీఎం జగన్ బటన్ నొక్కిన వెంటనే మహిళల ఖాతాల్లోకి జమవుతున్నాయని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అయ్యేందుకు మహిళలే నడుం బిగిస్తారని చెప్పారు. మహిళా ఓటర్లలో 80 శాతం పైగా వైఎస్సార్‌సీపీకే వేస్తారని చెప్పారు. చంద్రబాబు మహిళలకు డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని నమ్మించి, గత ఎన్నికల్లో పసుపు కుంకుమ పేరుతో రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. చంద్రబాబును మహిళలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

పథకాల సొమ్ము మహిళల ఖాతాల్లోనే

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అమలు జేసిన సంక్షేమ పథకాల్లో 20కి పైగా పథకాల సొమ్ము మహిళల ఖాతాల్లోనే జమ చేశారని చెప్పారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, కాపు నేస్తం, చేదోడు, నేతన్న నేస్తం, సున్నా వడ్డీ, వసతి దీవెన, విద్యా దీవెన, ఈబీసీ నేస్తం, ఇళ్ల నిర్మాణ సొమ్ము, విద్యా కానుక వంటి పథకాల సొమ్ము మహిళల ఖాతాల్లో జమ చేసి, పథకాల్ని సద్వినియోగ పరచారని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



జనసేన, టీడీపీ నేతల్ని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం మండలంలోని వెంప, కొత్త పూసలమర్రు గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై చంద్రబాబు అనేక కుట్రలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలబడ్డారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి రాష్ట్ర స్థాయిలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. భీమవరం మండలంలో శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన్ మిషన్ పథకంలో ఇప్పటికే ఉచితంగా పైప్‌లైన్ వేశామన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతిల్లు లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో పాటుగా ఇంటి నిర్మాణాలకు రూ.1.80 లక్షలు ఉచితంగా మంజూరు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందఅన్నారు. నియోజక వర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని, ఇతర పార్టీలలో ఉన్నవారు, ప్రజలకు సేవలు చేయాలనుకునేవారు కచ్చితంగా వైఎస్సార్‌సీపీ వేదికగా చేసుకుని తనతో నడవాలని ఆయన కోరారు. టీడీపీ జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కొత్త పూసలమర్రు సర్పంచ్ జల్లా కొండయ్య, ఎంపీటీసీ తిరుమాని తులసిరావు, కొల్లాటి సోమరాజు, తిరుమాని శ్రీనివాస్, బస్వాని గోవింద్, బస్వాని నాని, వెంప గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు, దాట్ల శ్రీనివాసరాజు, సానబోయిన బాపూజీ, సత్యనారాయణ, చిలకపాటి ఆదాము, పి.ఫణి రాజు, తెన్నేటి దాసు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ముసునూరు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారంతో దాడి చేసి, మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పి.వాసు తెలిపారు. చెక్కపల్లికి చెందిన బూబత్తుల సుబ్బారావు(65) గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి మద్యం బాటిల్స్ తెచ్చి అధిక ధరలకు విక్రయిస్తుండడంతో, నిఘా పెట్టి ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించారు. ఐదు బీరు బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని సోమవారం నూజివీడు కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అక్రమంగా మద్యం, నాటుసారా విక్రయాలు నిర్వహిస్తే దాడులు జరిపి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, పక్కన చిన్నం రామకోటయ్య

నూజివీడు: ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఇటీవల సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య అనుచరులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, చిన్నం రామకోటయ్యల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎంతో చేసిన వైఎస్ జగన్‌ను కాదని, గతంలో ఏమీ చేయకుండా రాష్ట్రాన్ని దోపిడీ చేసిన చంద్రబాబుకు ఓటు వేయరన్నారు. యువత, మహిళలు, రైతులు, మేధావులు, పేదలు ఇలా అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 40 వేల మంది రైతులకు రైతు భరోసా పథకం కింద ఐదేళ్ల పాటు ప్రభుత్వం ఆర్థికసాయం అందించిందన్నారు. గ్రామగ్రామాన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతాప్ అప్పారావు విజయం ఖాయమని, రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ నూజివీడులో ప్రతాప్‌కు లభించేలా ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. నూజివీడు కోటపై వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయాలన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. నాలుగు పోర్టులను నిర్మిస్తుండగా, మరో పది ఫిషర్‌హార్బర్‌లను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒకేసారి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, ఉద్దానం బాధితుల కోసం రూ.600 కోట్లతో మంచినీటి పథకాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా కిడ్నీ రీసెర్చ్ కేంద్రాన్ని సైతం నెలకొల్పారన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అనేక పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బసవరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కలిదిండి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తనయుడు వీర ఆది వినయ్ అన్నారు. ఎస్ఆర్‌పీ అగ్రహారంలో 50 మంది టీడీపీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఆది వినయ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. గూడవల్లి లక్ష్మణ్, కట్టా నాగరాజు, అప్పన్న, కాగిత గణేష్, కట్టా సత్యనారాయణ, కట్టా సాంబయ్య, గూడవల్లి రాజశేఖర్, తదితరులు పార్టీలో చేరారు.

హైకోర్టులో న్యాయమూర్తులను నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్

ఏలూరు (టూటౌన్): హైకోర్టులో న్యాయమూర్తులను నియమించాలని, మహిళా న్యాయవాదులకు కోర్టుల పరిధిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ కోరారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అనేక పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 531 కోర్టుల పరిధిలో కనీస సౌకర్యాలు లేక కక్షిదారుల, న్యాయవాదులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐలును బలోపేతం చేసి న్యాయవాదులు ప్రజల హక్కులు కాపాడడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐలు అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ, ఏపీ ఐలు గౌరవ అధ్యక్షుడు దిగుపాటి రాజగోపాల్, హైకోర్టు ఐలు అధ్యక్షుడు నర్రా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేతగా ఇండియన్ బ్యాంక్



బాస్కెట్‌బాల్ విజేత ఇండియన్ బ్యాంక్ జట్టుకు కప్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: పట్టణంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తోన్న బొబ్బిలి కొండలరావు మెమోరియల్ జాతీయ స్థాయి పురుషుల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఇండియన్ బ్యాంక్ జట్టు విజేతగా నిలిచింది. స్థానిక ధర్మ అప్పారావు కళాశాలలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్, ఇండియన్ నేవీ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ప్రారంభం నుంచి ఇరుజట్ల ఆటగాళ్లు నువ్వానేనా అన్నట్లుగా ఆడారు. ఇండియన్ బ్యాంకు జట్టు 78–66 తేడాతో ఇండియన్ నేవీ జట్టుపై విజయం సాధించింది. సూపర్‌లీగ్ విధానంలో నిర్వహించిన ఈ పోటీల్లో విన్నర్ తరువాత అధిక పాయింట్లు సాధించిన కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వితీయ స్థానం, ఇండియన్ నేవీ తృతీయ స్థానం, ఇండియన్ ఆర్మీ నాలుగో స్థానంలో నిలిచాయి. విజేతకు రూ.75 వేలు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30 వేలు నగదు బహుమతిని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా అందజేశారు. బాస్కెట్‌బాల్ పోటీలకు నూజివీడు ఎంతో ప్రసిద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, తమ పిల్లలకు తర్ఫీదు ఇప్పించాలన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ టీవీ కృష్ణారావు, ప్రెసిడెంట్ రామిశెట్టి మురళీకృష్ణ, కేసీపీ సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ కుక్కడపు రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు దాసరి సూర్యనారాయణ, పగడాల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. ఆదివారం స్థానిక ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సులో మాట్లాడారు. పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో 92 శాతం ఓటింగ్ జరిగేలా స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. గత 40 రోజుల నుంచి జిల్లాలో 1757 పైగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలకు సంబంధించిన కచ్చితమైన ఫిర్యాదుల్ని ప్రజలు 9491041435 వాట్సప్ నెంబరుకు పంపవచ్చన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించారన్నారు. ప్రేమాలయం కమిటీ చైర్మన్ వెంకటేష్ గురూజీ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మండవల్లి: విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో ఒక మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దుల రాధ(30)కి 2014లో సాయికృష్ణతో వివాహం జరిగింది. సాయికృష్ణ తాగుడికి బానిసై భార్యను వేధిస్తున్నాడు. ఆమె ఈ నెల 26న కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలుపుకుని తాగింది. మరుసటి రోజు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆమె తండ్రి ఓరుగంటి వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

క్లుప్తంగా

మానవత ద్వారానే మెరుగైన సమాజం



మానవత డైరీని ఆవిష్కరిస్తున్న సభ్యులు

పెంటపాడు: మానవత ద్వారానే మెరుగైన సమాజం సాధ్యమని మానవత ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు పేర్కొన్నారు. ఆదివారం పెంటపాడులోని మానవత చైర్మన్ తాడేపల్లి మోహనరావు అధ్యక్షతన మండల మానవత సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో 113 మండలాల్లో 65 వేల మంది సభ్యులతో 595 ఫ్రీజర్లు, 68 శాంతి రథాలు, 20 అంబులెన్స్‌లు, 15 వాటర్ ట్యాంక్‌లతో సేవలు అందజేస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి టీవీ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మానవత సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తారాడి పాల్, ఏలూరి వీరాస్వామి, సత్తారు రాము, కృపావరం, ప్రభువరం, మానుకొండ సునీల్, దావీదు, జయరాజు, కేశవరావు, తదితర మానవత సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కారుమూరి పరామర్శలు

ఇరగవరం: మండలంలోని ఇరగవరం ఎంపీటీసీ సభ్యుడు మంగెన రామానాయుడిని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రామానాయుడు తల్లి మంగెన భారతి అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఇరగవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గరగ నాగేశ్వరరావు కుటుంబాన్ని కూడా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో మంత్రి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పాలా పాలేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుడిపూడి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు యుగంధర్, జక్కంశెట్టి రాంబాబు, మంగెన రామయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

ఇరగవరం: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇరగవరం మండలం రాపాక గ్రామంలో వైఎస్సార్ సీపీ బూత్ లెవల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావును, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పొందిన లబ్ధిని వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొక్కిరాల రామారావు, సర్పంచ్ బృందావనం గోపాలకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు రమేష్, పితాని బలరాముడు, వీరవల్లి సత్యనారాయణ, మెంటారావు, జోషి, వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దినేష్‌రెడ్డి, ద్వారంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయానికి రూ.50 వేలు వితరణ



కుంచనపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కుంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీదేవీ, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి పట్టణానికి చెందిన పూడి సురేంద్ర గీతా వెంకటభవాని దంపతులు రూ.30వేలు, చిట్టూరి వీరేంద్రకుమార్ రూ.20వేలు విరాళాన్ని ఆదివారం ఆలయ ట్రస్ట్, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు.

వైభవంగా కనకదుర్గమ్మ గ్రామోత్సవం

యలమంచిలి: ఉగాది సందర్భంగా అడవిపాలెం గ్రామంలో నిర్వహించే గ్రామదేవత కనకదుర్గమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆసాదులు అమ్మవారి వెండి ఘటాలను తలపై ఎత్తుకుని మంగళవాయిద్యాలతో గ్రామమంతా ఊరేగించారు. వెండి ఘ టాలు ఎత్తుకుని అమ్మవారి రూపంలో తమ ఇళ్లకు వచ్చిన ఆసాదుల పాదాలను మహిళలు పసుపు నీళ్లతో కడిగి, కర్పూరంతో హారతులిచ్చారు.

రైతులకు భరోసా.. ఆర్బీకేలు

- సొంత గ్రామాల్లోనే రైతులకు మేలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



తణుకు మండలం తేతలిలో రైతు భరోసా కేంద్రం (ఫైల్)

తణుకు టౌన్: రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించి వ్యవసాయాన్ని పండగలా మార్చారు. రైతుకు పెట్టుబడి సాయంతో ప్రారంభించి.. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమేకాక, రైతులకు సకాలంలో సొమ్ములు అందించే విషయంలో కూడా రైతుకు భరోసా కల్పిస్తున్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను స్థాపించి రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడమే కాక సకాలంలో రైతులకు అందజేస్తున్నారు. పండించే పంటలపై వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. జగనన్న పుణ్యమా అని రైతు కుటుంబాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. రైతుగానే కాకుండా ఆ కుటుంబంలో ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయని, వాటితో మరింత చేదోడుగా సహకారం అందుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చేసిన మేలు ఏమీ లేదని, ఎరువులు, పురుగుమందుల కోసమే అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు రైతులు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందజేయడంతో మరింత సహకారం అందుతుందన్నారు.

ఆర్బీకేలతో రైతులకు మరిన్ని సేవలు

రైతు భరోసా కేంద్రాల ద్వారా మట్టి నమూనా పరీక్షలు, విత్తనాల రాయితీ సరఫరా, (ఈ-క్రాప్) పంట నమోదు, ఎరువుల సరఫరా, పశువులకు దాణా, గిట్టుబాటు ధర కల్పించడం, డిజిటల్ లైబ్రరీ ద్వారా రైతులకు అవసరమైన సమావేంలో ధాన్యం కొనుగోలు, రైతులకు రుణాలు ఇప్పించడం, వ్యవసాయంపై సూచనలు ఇవ్వడం తదితర అవసరాలు అన్నీ ఈ కేంద్రాల ద్వారానే అందజేస్తున్నారు.

గత ఐదు సంవత్సరాలుగా తణుకు నియోజకవర్గంలోని రైతులకు రైతు భరోసా ద్వారా అందించిన సహాయం

సంవత్సరం	మండలం	లబ్ధిపొందిన రైతులు	మొత్తం.. రూ.లలో
2019-20	తణుకు	5,565	7,51,27,500
	ఇరగవరం	6,672	8,03,23,216
	అత్తిలి	6,525	8,80,87,500
2020-21	తణుకు	5,542	7,48,17,000
	ఇరగవరం	6,888	9,32,30,159
	అత్తిలి	6,927	9,35,14,500
2021-22	తణుకు	5,488	7,40,88,000
	ఇరగవరం	7,333	8,27,46,992
	అత్తిలి	6,868	8,27,18,000
2022-23	తణుకు	4,863	4,69,98,500
	ఇరగవరం	7,088	7,12,20,629
	అత్తిలి	6,756	9,12,06,000
2023-24	తణుకు	5,389	7,27,51,500
	ఇరగవరం	7,672	10,35,72,000
	అత్తిలి	6,443	8,69,80,500
మొత్తం	రైతులు	96,019	రూ.121,73,81,996

క్రమం తప్పకుండా భరోసా వచ్చింది



వేల్పూరు గ్రామంలో ఎకరా 20 సెంట్ల వ్యవసాయ భూమిలో వరి పండిస్తున్నాను. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత రైతు భరోసా పథకంతో రైతులకు ఆర్థిక భరోసా ఏర్పడింది. తనకు ప్రతి ఏటా ఈ నాలుగేళ్ల రూ. 13, 500 క్రమం తప్పకుండా బ్యాంక్ ఖాతాలోకి వచ్చాయి. దీనితో పాటు వృద్ధాప్య పింఛన్, ఉచిత రేషన్ బియ్యం వంటివి కూడా అందజేయడంతో మా కుటుంబానికి కొండంత అండగా రైతు భరోసా నిలిచింది.

– రెడ్డి వెంకట కృష్ణారావు, రైతు, వేల్పూరు, తణుకు మండలం

తణుకు నియోజకవర్గంలో 121.73 కోట్ల లబ్ధి



తణుకు నియోజకవర్గంలోని 96,019 మంది రైతులకు గత నాలుగేళ్లలో రైతు భరోసా పథకంలో రూ.121 కోట్ల 73 లక్షల లబ్ధి చేకూరింది. రైతుల సంక్షేమం, అభివృద్ధికి గతంలో ఏ ప్రభుత్వం, దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందజేశాం. మన రాష్ట్రంలో రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ఇతర రాష్ట్రాలు ఆసక్తిగా పరిశీలిస్తున్నాయి. రైతు భరోసా పథకం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పథకాలతో రైతులకు ఆర్థిక భరోసా కల్పించి వారిని కష్ట సమయాల్లో ఆదుకోవడంతో పాటు రైతులకు అవసరమైన అన్ని వసతులు, సేవలు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి

భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



తణుకు: చర్చిలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరావు

తణుకు టౌన్: యేసుక్రీస్తు పునరుత్థానుడైన రోజును పురస్కరించుకుని క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా తణుకు నియోజకవర్గంలోని వివిధ చర్చిల్లో జరిగిన ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రైస్తవ సంఘాల పెద్దలు, పాస్టర్లను కలసి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ఈస్టర్ సందేశాలను అందించారు. పట్టణంలోని ఆర్‌సీఎం, జీడీఎం, లూథరన్, తదితర చర్చిల్లో మంత్రి కారు మూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఉపాధ్యక్షుడు సుద్దుల పాండు, పాస్టర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు



తాడేపల్లిగూడెం రూరల్: మారంపల్లి చర్చిలో ఈస్టర్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని గ్రామ గ్రామాన క్రీస్తు విశ్వాసులు ఈస్టర్ వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా జగన్నాథపురం, మారంపల్లి, కుంచనపల్లి, మాధవరం, అప్పారావుపేట, ఉప్పరగూడెం, మెట్ట ఉప్పరగూడెం, నవాబుపాలెం, నందమూరు తదితర గ్రామాల్లోని ఉదయాన్నే లేచి సమాధులను అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాపుల రక్షణార్థం శిలువనెక్కి, ఆ తదుపరి సమాధి నుంచి క్రీస్తు పునరుత్థానం గురించి పాస్టర్లు విశ్వాసులకు వివరించారు. విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుల సేవలు అభినందనీయం



రంగస్థల కళాకారుల సభలో నృత్య ప్రదర్శనలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘ సేవలు అభినందనీయమని పలువురు కళాకారులు, పట్టణ పెద్దలు కొనియాడారు. కళాకారుల సంక్షేమ సంఘం 142వ నెలవారి కళాకారుల సభ ఆదివారం రాత్రి గీతా మందిరంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు నూరంపూడి వెంకట రమణ అధ్యక్షత వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. రమ్యశ్రీ నాట్య కళానికేతన్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, అన్నమయ్య కీర్తనలు, కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. వల్లి, మోహన్ యువజన సేవా సంఘ అధ్యక్షుడు పఠాన్ వల్లికి గౌరవ సత్కారం, నాట్యాచారిణి రమ్యశ్రీకి నాట్యా కళారత్న పురస్కారం, ఉత్తమ ఉపాధ్యాయులు బండారు జ్ఞాన ప్రసాద్‌కు ఉద్యోగ సేవా పురస్కారం, సీనియర్ కళాకారులు వాడపల్లి చిన్నారావుకు ఆర్థిక సత్కారం చేశారు. తెలుగు సాహితీ సమాఖ్య అధ్యక్షుడు మండా బ్రహ్మాజీ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. పట్టణ ప్రముఖులు కళాకారులు, ప్రజలు హాజరైయారు. ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి తగరంపూడి మురళీకృష్ణ, జేకే కృష్ణ, మాసా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

తాడేపల్లిగూడెం అర్బన్: పింఛన్ల పంపిణీకి వలంటీర్లను దూరం చేయడం సమంజసం కాదని, ఈసీ పునరాలోచించాలని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ల కోసం సచివాలయాలకు వెళ్లడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నిమ్మగడ్డ రమేష్ చౌదరి, రామోజీరావులు చంద్రబాబుకు బినామీలని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సేవలకు వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపించేస్తారని భయంతో తెదేపా, జనసేన పార్టీల నాయకులు కుట్రలు చేస్తున్నారన్నారు. ఆ కుట్రల్లో భాగమే వలంటీర్ల సేవలను నిలిపివేయాలని పిటిషన్లు వేయడమేనన్నారు. ప్రజలను ఇబ్బందులు గురిచేసే చర్యల వల్ల వారికే నష్ట కలుగుతుందని హితవు పలికారు. తెదేపా, జనసేన నాయకులు చేస్తున్న అమానుష చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లువేసి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టరు చోడగిరి చినబాబాబు, బొద్దాని శ్రీనివాసు, కోడే సత్యశ్రీనివాసు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి కావడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

4న గూడెంలో యూపీఏ సర్వసభ్య సమావేశం

పెంటపాడు: మండలంలో ఈనెల 4వ తేదీన మండల యునైటెడ్ పాస్టర్స్ అసోషియేషన్ (యుపీఏ) అసోషియేషన్ సర్వసభ్య సమావేశం గూడెం ఫెయిత్ చర్చిలో నిర్వహించనున్నట్లు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ప్రాస్టర్ల సంఘ నాయకులు జీజే జ్యోతి ఆనంద్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబోయే ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ ఎం. వేదనాయకం హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. గూడెం టౌన్, గూడెం, పెంటపాడు మండల సంఘ సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే సీఎంగా రావాలి

తణుకులో ఎన్నికల ప్రచారంలో మంత్రి కారుమూరి



తణుకులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమం అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, టీడీపీ వస్తే ప్రజలను దోచుకుతినేందుకు జన్మభూమి కమిటీలు వస్తాయని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. తణుకు 19వ వార్డులో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి కారుమూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 19వ సంవత్సరం వరకు టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ఏ లబ్ధి కావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించుకోవాల్సి వచ్చేదని, కానీ జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ 58 నెలల కాలంలో అర్హులైతే చాలు సంక్షేమం ఇంటి గుమ్మంలోకే వచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలిపారు. కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా టీడీపీ, జనసేన పార్టీల వారికి కూడా సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. సంక్షేమ ప్రభుత్వం కావాలో, జన్మభూమి కమిటీలు కావాలో ప్రజలకు ఇప్పటికే ఆలోచించి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాబట్టి ప్రజలంతా తమ విలువైన ఓటును ఎమ్మెల్యేగా అభ్యర్థిగా నాకు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటేయమని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, న్యాయవాది బలిజేపల్లి రవి శంకర్, వి.సీతారాం, పేరయ్యశాస్త్రి, ఫణికుమార్, చేశెట్టి లలితా శంకర్, వీరమల్లు ఫణీంద్రకుమార్, కొమ్మోజు రామకృష్ణ, కుడుపూడి చంద్రరావు, వై.రామకృష్ణ, రామాంజనేయులు, వాసు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్, క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేశాం

- ఓపెన్ జిమ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాం
- రానున్న రోజుల్లో తాగునీటి సదుపాయం కలుగజేస్తాం
- గుడ్ మార్నింగ్ తణుకు కార్యక్రమంలో వాకర్స్‌తో మంత్రి కారుమూరి



తణుకులో వాకర్స్‌తో కలిసి అడుగేస్తున్న మంత్రి కారుమూరి



మంత్రి కారుమూరిని సత్కరిస్తున్న కూరగాయల వర్తక సంఘ నాయకులు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు అర్బన్: వాకర్స్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని సభ్యులెవ్వరూ తమకు అవసరమైన వసతుల కోసం ఎటువంటి డొనేషన్స్ ఇవ్వాల్సిన పరిస్థితి లేదని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. తణుకులో మంత్రి కారుమూరి ఆదివారం గుడ్ మార్నింగ్ తణుకు కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీచిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో క్రీడా ప్రాంగణం, వాకింగ్ ట్రాక్‌లో ఎన్నో సమస్యలు ఉండేవని వాటన్నింటిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు చెప్పారు. ముఖ్యంగా ట్రాక్ చుట్టూ ఉన్న పల్లపు ప్రాంతాన్ని మెరకచేసి ట్రాక్‌ను మరింత చక్కగా తీర్చిదిద్దామని వివరించారు. అంతేకాకుండా వాకింగ్ అనంతరం వ్యాయామం చేసుకునేందుకు ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో మంచి నీటి సదుపాయం కలుగజేస్తామన్నారు. వాకర్స్ అంతా కూడా తమకు ఎవరు మంచి చేశారో గుర్తించి ఓటు వేయాలని కోరారు. వాకర్స్ ఏ సౌకర్యం కావాలన్నా తనను నేరుగా కలవవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వాకింగ్‌తోపాటు కాస్సేపు యువతతో క్రికెట్, షటిల్ ఆడి వారితో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, వీరమల్లు ఫణీంద్రకుమార్, చేశెట్టి లలిత శంకర్, మారిశెట్టి శేషగిరి, పిల్లి సూరిబాబు, సాక్షి గోపాలరావు, పుల్లెపు సూర్యచంద్రరావు, మండ సూరిబాబు, రేలంగి రాంబాబు, గారపాటి సత్యనారాయణ, జల్లూరి జగదీష్, మానేపల్లి శేఖర్ పాల్గొన్నారు.

కూరగాయల వర్తక సంఘ సభ్యులతో...

నీరుల్లి పచ్చిమిర్చికూరగాయల వర్తక సంఘం నాయకులు, సభ్యులతో మంత్రి కారుమూరి ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల సమీపంలో ఉన్న మార్కెట్ వద్దకు వెళ్లి వారిని కలవడంతో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు చినిమిల్లి సాంబ, కొత్తపల్లి రామచంద్రరావు, యిండుగపల్లి బలరామకృష్ణ, పసుపులేటి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ దంపతులను ఆశీర్వదించిన మంత్రి కారుమూరి

తణుకు టౌన్: మండలంలోని దువ్వ గ్రామంలో వివాహం చేసుకున్న వాలంటీర్ వివాహ మహోత్సవానికి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శనివారం రాత్రి దువ్వ గ్రామంలో జరిగిన వలంటీర్ తిగిరెడ్డి మహేష్ వివాహం ఆతని నివాసంలో జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులు మహేష్, భవానీలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచాం

తణుకు టౌన్: ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చి, మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించి, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా బావించి పాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం చేయాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఆదివారం రాత్రి తణుకు మండలం వేల్పూరు గ్రామంలోని చింతలదొడ్డిలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, నియోజకవర్గ పరిశీలకుడు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, వేల్పూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ చుండ్రు శ్యామల, మహాలక్ష్మీ చెరువు గ్రామ సర్పంచ్ పాలా శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.